నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

శుక్రవారం 1 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 1, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 8



పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల సామగ్రితో స్ట్రాంగ్ రూమ్‌కు వెళ్తున్న సిబ్బంది



కురవి మండలంలోని పోలింగ్‌బూత్‌లో బారులు తీరిన జనం



- జిల్లాలో 83.70 శాతం పోలింగ్ నమోదు
- డోర్నకల్ 86.71 శాతం, మహబూబాబాద్‌లో 81.09 శాతం
- ఉదయం 7 నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు
- సాయంత్రం ఐదు గంటలలోపు వచ్చిన వారికి అవకాశం
- రాత్రి దాకా కొనసాగిన పోలింగ్ ప్రక్రియ
- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు
- రెండు నియోజకవర్గాల పరిధిలో 539 కేంద్రాలు
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

- లోపలి పేజీల్లో

# పోలింగ్ ప్రశాంతం

## జిల్లాలో ఓటెత్తిన ప్రజలు





మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో..

అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ జిల్లాలో గురువారం ప్రశాంతంగా ముగిసింది. ప్రజలు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటువేసేలా అధికార యంత్రాంగం సకల ఏర్పాట్లు చేసింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ రాత్రి దాకా కొనసాగింది. సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వారికి రాత్రి వరకు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద జనం బారులు తీరారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో 81.09శాతం, డోర్నకల్ నియోజకవర్గంలో 86.71శాతం, మొత్తం జిల్లాలో 83.70శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సుమారు 2వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండు నియోజకవర్గాల పరిధిలో 539 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 3,695 మంది ఎన్నికల సిబ్బంది విధులు నిర్వర్తించారు.

-మహబూబాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ)